# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



శనివారం 19, అక్టోబర్ 2024 | 16 పేజీలు




## ఆలస్యంగా చేప పిల్లల పంపిణిపై ఆగ్రహం..

పరిమాణంపై నిలదీత..

నాసిరకంపై మండిపాటు..

ఎదుగుదలపై అనుమానం..

కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే..

50శాతం మాత్రమే పంపిణి..

8వ పేజీలో...



# పీటముడి

## మార్కెట్ కమిటీల ఏర్పాటుపై..

### మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం లేమితో చిక్కులు!

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్ పాలనలో నలిగిపోయాం... జెండాలు మోసినం... జెల్లకు వెళ్లి లాఠీ దెబ్బలు తిన్నాం... ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో క్లిన్ స్విప్ చేశాం... ముగ్గురు రాష్ట్ర క్యాబినెట్‌లో కీలక మంత్రి పదవి చేపట్టాం.. కానీ జెండాలు మోసిన కార్యకర్తలను వదిలేశారని జిల్లాలో కాంగ్రెస్ నాయకుల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతోంది. మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలు,నాయకుల మధ్య సయోధ్య లేకపోవడంతో జిల్లాలో నామినేటెడ్ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు నియామక ప్రక్రియ నిలిచిపోయింది.

ఉమ్మడి జిల్లాలో 14 మార్కెట్ కమిటీలు ఉండగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, మద్దులపల్లి కమిటీలకు మాత్రమే పాలకవర్గాల నియామకం జరిగింది. ఉమ్మడి జిల్లాలోని మిగిలిన 9 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 12 మార్కెట్ కమిటీలకు పాలకవర్గ కమిటీల నియామకం జరగలేదు. కమిటీ చైర్మన్లతో పాటు 14మంది పాలక వర్గ సభ్యులతో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయ్యాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా మైదాన ప్రాంతంలో 8, ఏజెన్సీలో 6 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.వాటిలో ఖమ్మం, మద్దులపల్లి, నేలకొండపల్లి, మధిర, వైరా, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయి.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం,ఇల్లందు, బూర్గంపాడు, దమ్మపేట, భద్రాచలం, చర్ల వ్యవసాయమార్కెట్‌లో ఉన్నాయి.వీటిలో పాలేరు నియోజకవర్గంపరిధిలోని రెండు మార్కెట్ కమిటీలకు మాత్రమే పాలక వర్గం నియమించారు.మిగిలిన మార్కెట్ కమిటీలకు పాలకవర్గాల నియామకాలు ఎప్పుడెప్పుడా అని కాంగ్రెస్ నాయకులు కళ్లలో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు.

**జెండాలు మోసినం-జైళ్లకు వెళ్లినం,**
**మా కష్టాన్ని గుర్తించరా**
**అని కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన**

ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ అనుచరుల పేర్లు చూస్తుండగా స్థానిక ఎమ్మెల్యేలు మరో జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి అందజేశారు. దీంతో ప్రజా ప్రతినిధుల మధ్య జాబితాలో వైవిద్యాలు ఉండటంతో పాలక వర్గాల నియామకం

2వ పేజీలో...




2 లో..

# తహసీల్దార్ తీరు.. రెవెన్యూ వ్యవస్థకే.. మచ్చ!

**రంగంలోకి దిగి ఇంటిలిజెన్స్ వర్గాల ఆరా**

**ఓ రాజకీయ పార్టీ, స్వచ్ఛంద సంస్థలు సమాయత్తం**

**బీఆర్ఎస్ సర్కార్‌లో విధుల్లోకి చేరిన అధికారి**

**సత్తుపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో విధుల్లోకి చేరిన తహసీల్దార్ ఓ వర్గానికి చెందిన కొందరికే ఉపయోగపడుతున్నారే తప్ప ఎక్కువ మంది రైతులకు, వివిధ వర్గాల ప్రజలకు ఉపయోగపడటంలేదని ఆయనపై ఆరోపణలు లేక పోలేదు. ఈయన వ్యవహారశైలి, తీరు తెన్నులు కింది స్థాయి సిబ్బందే కాకుండా పలు వర్గాల ప్రజల నుండి రోజు రోజుకు విచిత్రంగా వెలుగు చూస్తుంది.వార్త దినపత్రికలో ప్రచురితమవుతున్న వరుస కథనాలకు వేంసూరు మండలంలో ఓ రాజకీయ పార్టీవారితో పాటు పలు స్వచ్ఛంధ సంస్థల వారు తహసీల్దార్ సేవలు మాకు అవసరం లేదని ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సమాయత్తం అవుతున్నట్లు శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. మండల స్థాయి అధికారి అంటే సమాజంలో



## విధుల నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని నిజాయితీతో పనిచేయాలి

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు

పెండింగ్ రెవెన్యూ అంశాలపై తహశీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** ప్రభుత్వంలో పనిచేస్తున్నప్పుడు మన విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని మనం చేసే పని వల్ల ప్రజల సమస్యలు దూరమవుతాయని

## భద్రాద్రి దేవస్థాన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

-రాముడి పేరు చెప్పి రోడ్డు మీదకు లాగకండి

-నష్టపరిహారం షాపుల యజమానులకైతే .. వ్యాపారుల పరిస్థితి ఏంటి ?

-చిరువ్యాపారుస్తులకై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి

-ప్రత్యేక కాంప్లెక్స్‌ను నిర్మించి ఇవ్వండి

-భూసేకరణ చట్టం 2013 ప్రకారం తీవ్రంగా నష్టపోతాం

-న్యాయం చేయకపోతే కోర్టును ఆశ్రయించక తప్పదు

-గ్రామసభలో మొర పెట్టుకున్న భద్రాద్రి దేవస్థాన పరిసర ప్రాంత ప్రజలు,వ్యాపారస్తులు

11వ పేజీలో...

## మార్కెట్ కమిటీల ఏర్పాటుపై పీటముడి

(మొదటి పేజీ తరువాయి..)

ఆలస్యమవుతుందని తెలుస్తోంది. ఇది ఇలా ఉంటే పార్టీ కోసం త్యాగాలు చేసి ఎమ్మెల్యేలుగా గెలిపించి కొందర్ని మంత్రులుగా చేస్తే తమకు నామినేటెడ్ పోస్టుల నియామకం విషయంలో తమకు అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటై పదినెలలు పూర్తి కావస్తున్నా ఇంకా పాలక వర్గాల నియమించకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్‌పాలనలో ఎలాంటి పదవులు లేకపోగా నిర్లక్ష్యానికి నిర్బంధానికి గురయ్యామని కాంగ్రెస్ పాలనలో కూడా తమను పట్టించుకోవడం లేదని కొందరు నాయకులు బహిరంగంగానే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ద్వజమెత్తుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఓ సయోద్యకు వచ్చి పాలకవర్గాలను నియమించాలని కార్యకర్తలు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా కొందరు ఎమ్మెల్యేల అనుచరులు వారిపై ఒత్తిడి పెంచుతుండగా మరికొందరు నాయకులు రాజదాని చుట్టూ పదవుల కోసం ప్రదీక్షణలు చేస్తున్నారు.

**- పీసా చట్టం అమలు చేయాలి - ఆదివాసీలు -**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆరు మార్కెట్ కమిటీల పదవులను పీసా చట్టం ప్రకారం తమకే కేటాయించాలని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. కొందరు ఆదివాసీలు ఈ విషయమై న్యాయస్దానాలు సైతం ఆశ్రయించారు. ఏజెన్సీలో పదవులను గిరిజనేతరులతో భర్తీ చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. ఏజెన్సీలో ఉన్న మార్కెట్ కమిటీలకు గిరిజనేతరులను నియమించరాదని ఆదివాసీలే హెచ్చరికలు చేస్తున్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంత మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకం ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా తయారైంది.

**- ఖమ్మం మార్కెట్ కమిటీ కీలకం -**

తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రెండో అతి పెద్ద లావాదేవీలు జరిగే మార్కెట్. ఈ మార్కెట్‌కు ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు సైతం మిర్చి, పత్తి, ధాన్యం, మొక్కజొన్న, కందులు, పెసలు, వేరుశెనగలు తదితర పంటల ఉత్పత్తులు అధిక మొత్తంలో వస్తుంటాయి. ఈ మార్కెట్ కమిటీకి పాలక వర్గం లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా మారింది. ప్రధానంగా రైతులకు వ్యవసాయ ఉత్పత్తులకు ధర నిర్ణయించే విషయంలో కొందరు అధికారులు వ్యాపారులతో కుమ్మకై రైతులకు మద్దతు ధర కాదు కదా కనీస ధర కూడా వచ్చేలా చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పాలక వర్గం లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా మారింది. జిల్లాలోని మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించాలని పార్టీ కోసం శ్రమించిన నాయకులను గుర్తించి వారికి పదవులు ఇవ్వడం మూలాన ఎన్నికల్లో పార్టీ అభ్యర్దుల గెలుపు కోసం గుర్తింపు ఇచ్చినట్లు అవుతుందని కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పార్టీ హైకమాండ్‌ను డిమాండ్ చేస్తున్నారు.

# పక్కాగా గ్రూప్స్‌పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోపాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, విద్యావిభాగం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షలకు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ డా.ఎం.మహేందర్‌రెడ్డి, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. గ్రూప్2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్దుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పరీక్షా ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్టాంగ్‌రూమ్‌లను గుర్తించాలన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రూప్ పరీక్షల నిర్వహణకు మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, 68 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, మిగతా కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయో లేవో పరిశీలించి దృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రూప్స్ పరీక్షకు సంబంధించి స్ట్రాంగ్‌రూమ్‌ను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రూప్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు సంబంధిత అధికారులు వివరించగా, నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 28వేల468 అభ్యర్దులు గ్రూప్ 3 పరీక్షలకు హాజరవుతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ నోడల్ అధికారిగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజ్, ఖమ్మం ప్రిన్సిపాల్, ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కాలేజ్ ఖమ్మం ప్రిన్సిపల్‌లను రీజనల్ కోఆర్డినేటర్లుగా నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్, డిఆర్వో రాజేశ్వరి, ఏసిపి రమణమూర్తి, ఏటివో విజయ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## తహసీల్దార్ తీరు... రెవెన్యూ వ్యవస్థకే మచ్చ ...!

(మొదటి పేజీ తరువాయి..)

ఆదర్శవంతంగా ఉంటూ, ప్రజలకు ఉపయోగపడే సేవలు అందించాలే తప్ప ప్రజల చేత చీత్కారానికి గురి కాకూడదని ప్రజలు పేర్కొంటున్నారు. దీనికి తోడు ఈ అధికారి అవసరమైన కొందరికే ప్రాధాన్యత ఇస్తూ కొందరిని దగ్గరికి రానీయడం లేదని, పని మీద వచ్చామని కలిసి అడిగితే రేపు రా, మాపు రా అని వాయిదాలు వేస్తూ వేస్తూ రోజులు గడుపుతున్నారని ఓ రాజకీయ పార్టీకి చెందిన వారు తమ ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారి సహజంగా క్రింది స్థాయి స్త్రీ, పురుష ఉద్యోగులతో గౌరవ మర్యాధలతో ఐక్యమత్యంగా ఉంటూ ప్రజలకు సంపూర్ణంగా సేవలదించాల్సి ఉరగా, ఈ అధికారి విషయంలో సిబ్బందికి, అధికారికి మధ్య సమన్వయం లోపించడంతో వీరి మధ్య అంతర్గత యుద్దం నడుస్తుండటంతో మధ్యలో ప్రజలు నలిగిపోతున్నారు. అధికారి వేధింపులు బరించలేక పోతున్నామని, కార్యాలయం మినిస్ట్రిరియల్ స్త్రీ, పురుష ఉద్యోగులు ఓ వైపు కత్తులు నూరుతుండగా, మరో వైపు గ్రామ పంచాయతీ స్త్రీ, పురుష కార్యదర్శులు తహీసల్దార్ తీరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి సమాయత్తం అవుతున్నట్లు ప్రభాతవార్తకు తమ గోడును వినిపించారు. తహసీల్దార్ వ్యవహార తీరు తెన్నులు రెవెన్యూ వ్యవస్థకే మచ్చ తెచ్చిట్లుగా ఉందని తోటి ఉద్యోగులే కాకుండా, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, ప్రజా సంఘాల వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటిల్‌జెన్స్ వర్గాల ఆరా :**

వేంసూరు మండల తహసీల్దార్ ఎంఎ. రాజు కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులను వేధింపులకు గురి చేస్తున్నాడని వార్త దినపత్రికలో కథనాలు రావడం విషయంపై ఇంటిలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగి శుక్రవారం ఆయా శాఖల ఉద్యోగుల నుండి సమాచారం సేకరించినట్లు తెలిసింది. వార్త కథనాలు, విషయాలు ఎంత వరకు యదార్ధమని ఇంటిలిజెన్స్ వర్గాలు ఉద్యోగులను అడగాగా, అక్షర సత్యాలు అని, నూటికి నూరుశాతం నిజమని, తామే కాదు మా లాగా చాలా మంది బాధ పడుతున్నారని, తోటి ఉద్యోగుల ఫోన్ నెంబర్లు కూడా ఆ వర్గాలకు ఇచ్చినట్లు తెలిసింది. ఈ అధికారి నియంతృత్వ పోకడల తీరు మండల స్థాయి నుండి జిల్లా కేంద్రానికి కూడా చేరడం జరిగింది.

## విధుల నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆ దృక్పదం మనలో నిరంతరం ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పెండింగ్ రెవెన్యూ అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి మండల తహశీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. పెండింగ్ ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు, పెండింగ్ మీ సేవా దరఖాస్తులు, దరణి దరఖాస్తులు పెండింగ్ మ్యుటేషన్, ప్రభుత్వ స్థలాలు, కోర్టు కేసులు మొదలగు అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని, పలుమార్లు చెప్పినప్పటికి దరఖాస్తులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో తహశీల్దార్‌లు అలసత్వం వహించడం పలుమార్లు గమనించామని ఇదే దోరణి కొనసాగితే ఖమ్మం జిల్లాలో పనిచేయాల్సిన అవసరం లేదన్నారు. ఖమ్మం రూరల్ మినహా మిగిలిన మండలాల తహశీల్దార్లు, వరదల నేపథ్యంలో సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి జారీ చేయడంలో ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిసిందన్నారు. ప్రజల పట్ల మానవతా కోణం లేకుండా పనిచేయడం దారుణమన్నారు. మనం ప్రజల కోసం మాత్రమే ఉన్నామని, ప్రజల కంటే మేం గొప్ప అనే భావన ఉంటే వెంటనే దానిని తొలగించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిజాయితీతో పనిచేయాలన్నారు. పెండింగ్ ఉన్న కళ్యాణలక్ష్మి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, మండలంలో అధికంగా పెండింగ్ ఉన్న గ్రామాలకు ముందుగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను పంపి వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ప్రణాళిక ప్రకారం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలన్నారు. నెలల తరబడి పెండింగ్ దరఖాస్తులు ఒకే రోజులో పరిష్కరిద్దాం అనుకునే దృక్పదం మారాలని, ఏరోజు పని ఆ రోజు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ధరణి సంబంధించి పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్ ఉన్నాయో కారణాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. బల్క్ సమస్యలు ఉంటే ముందుగా వాటిని పరిష్కరించాలన్నారు. మండలాల నుంచి ప్రజల ద్వారా రెవెన్యూశాఖ, తహశీల్దార్ పనితీరుపై మంచి స్పందన లేదన్నారు. నిజాయితీతో పనిచేసే ఉద్దేశ్యం ఉంటేనే ఖమ్మంలో పనిచేయాలని, అవకతవకలకు పాల్పడాలనే ఆలోచన వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీఓ ఎల్.రాజేందర్, కలెక్టరేట్ ఏ.ఓ.అరుణ, తహశీల్దార్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు గ్రహీత షణ్ముఖ ప్రియను అభినందించిన ఆర్‌జెసి కృష్ణ



*ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*
నగరంలోని హార్వెస్ట్ కళాశాలలో ప్లస్ వన్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని జి.షణ్ముఖప్రియ కోడింగ్ ప్రోగ్రాంలో జాతీయ స్థాయిలో అవార్డు పొందటం వల్ల ఎస్‌బిఐటి కళాశాలలో ఎస్‌బిఐటి, ఆర్‌జెసి కళాశాలల చైర్మన్ ఆర్‌జెసి కృష్ణ అభినందనలు తెలిపి జ్ఞాపికను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ న్యూమరాలజీ, ఆస్ట్రాలజీ ఫేస్ రీడర్ డా.గండు హరికిషోర్ తనయ జి.షణ్ముఖ ప్రియ జాతీయ స్దాయికి ఎంపికై ఆవార్డు పొందటం హర్షణీయమని ఆర్‌జెసి కృష్ణ అన్నారు. అక్టోబర్ 2న అరకులో వైఎస్ చిన్నారావు, హెడ్ అలియాజేమ్స్‌డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటి యుఎస్‌ఏ ఆధ్వర్యంలో ఆస్ఐబేసిస్ ఆఫ్ కోడింగ్, వెబ్ డిజైనింగ్ ప్రోగ్రాంలో ఇండియన్ ఎన్‌జివో నేషనల్ కౌన్సిలింగ్‌లో నేషనల్ మల్టీ టాలెంట్ విభాగంలో ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తడం సాధారణ విషయం కాదని అన్నారు. ఈ మేరకు ఆర్‌జెసి కృష్ణ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## వెబ్ డిజైనింగ్, కోడింగ్ ప్రోగ్రాంలో జాతీయస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన హార్వెస్ట్ విద్యార్థిని



*ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*
ఇండియన్ ఎన్‌జిఓ అవార్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వెబ్ డిజైనింగ్ కోడింగ్ పోటీలలో తమ విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి మొదటి స్థానం సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్టోబర్ 10న ఆన్‌లైన్ వేదికగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బెంగుళూరు ఎన్‌జిఓ ఆవార్డ్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ టాలెంటెడ్ ఇన్ వెబ్ డిజైనింగ్, కోడింగ్ ప్రోగ్రాంలో తమ కళాశాల విద్యార్థిని జి.షణ్ముఖప్రియ జాతీయ స్థాయిలో పోటీపడి తెలంగాణ రాష్ట్రం నుండి మొదటి స్థానం సాధించినట్లు వారు వివరించారు. ఈ నెల 17న ఫలితాలు రాగా తమ విద్యార్థిని స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు వారు తెలిపారు. నేషనల్ టాలెంట్ అవార్డ్ 2024 సాధించిన తమ విద్యార్థినిని ఈ సందర్భంగా వారు అభినందించారు. శుక్రవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విద్యార్థినిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## సౌత్ జోనల్ స్థాయి పోటీలకు కె.ఆర్.ఆర్ విద్యార్థి ఎంపిక

*కోదాడ ప్రభాతవార్త:*
స్థానిక కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి సౌత్ జోనల్ విశ్వవిద్యాలయాల స్థాయి షటిలన బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు కలాశాల ప్రిన్సిపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన షటిల్ బ్మాడ్మింటన్ పోటీలలో 60 మంది క్రీడాకారులు పాల్గొనగా తమ కళాశాలకు చెందిన శ్రావణ్ కుమార్ విజేతగా నిలిచినట్లు తెలిపారు.

## కోడిపందెల స్థావరాలపై పోలీసులు దాడి

*పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త*
కోడి పందెల స్థావరాలపై పోలీసులు దాడి చేసిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఇ.బయ్యారం ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి పంచాయతీ సమీపంలో కొంతమంది కోడి పందెలు ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో దాడి చేసినట్టు తెలిపారు. దాడిలో కోడిపందెలు ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 10 ద్విచక్ర వాహనాలు, కోడిపుంజులు, నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా పేకాట, కోడిపందేలు, జూదం, బెట్టింగ్‌లు, గంజాయి రవాణా, అమ్మకాలు వంటి చట్టవ్యతిరేకమైన పనులు చేసినట్టయితే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## పాఠశాల తనిఖీ చేసిన ఎంఇఓ



*పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త*
మండల పరిధిలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఎంఇఓ నాగయ్య పరిశీలించారు. పాఠశాలలకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. ఉప్పాక పాఠశాలను ఉదయం 9 గంటలకు సందర్శించి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని ఉపాధ్యాయుల బోధన పనితీరును పరిశీలించారు. ఎంపిపిఎస్ పెంటన్నగూడెంలో గల ఎంపిపిఎస్ పాఠశాలను, మడతన కుంట ఎంపిపిఎస్ పాఠశాలను, బంధగిరి నగరంలో గల జిపిఎస్ పాఠశాలను, భూపాలపట్నంలో గల ఎంపిపిఎస్, బెస్తగూడెం ఎంపిపిఎస్ పాఠశాల, జగ్గారంలో గల ఎంపి యుపిఎస్ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు సబ్జెక్టులపై గల సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల రోజువారీ హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయా తరగతులు వెళ్లి విద్యార్థులో పాఠ్యాంశాలు చదివించారు. పాఠ్యాంశాలను ఎప్పటికపుడు చదవడం, రాయడం వల్ల విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన విధంగా చదువుకుని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



## పలు డివిజన్లలో పర్యటించిన కమీషనర్

*ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 18,ప్రభాతవార్త:*
నగరంలో 59,60 డివిజన్లలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య విజిట్‌లో భాగంగా పర్యటించారు. ఈ పరిశీలనలో కొత్తగా నిర్మించినటువంటి సిసి రోడ్లును, శానిటేషన్ పనులు సరిగా చేస్తున్నారా లేదా తెలుసుకున్నారు. రోజువారి చెత్త సేకరణకు ఆటోలు ట్రాక్టర్లు వస్తున్నాయా లేదా డివిజన్‌లో ఎంత మంది వర్కర్స్ ఉన్నారు. ఎక్కడెక్కడ ఎంత మంది పనిచేస్తున్నారు అనేది పరిశీలించారు. అదే విధంగా 48వ డివిజన్‌లో వర్షాలకు పాడైపోయిన రోడ్లు, డ్రైనేజిలకు వరద సహాయం క్రింద మంజూరైన రూ.10లక్షలలతో మరమ్మత్తుపనులకు మేయర్ పునుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, డిఈ మాధవి, ఏఈ కుమారస్వామి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*రుద్రంపూర్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*
స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ.. అప్యాయతలు, అనురాగాలు మర్చిపోతున్న ఈ రోజుల్లో స్నేహానికి విలువ నిచ్చి 14 ఏళ్లకు తిరిగి పూర్వ విద్యార్థులు కలుసుకున్న మహోన్నత ఘటన సోమవారం చుంచుపల్లి మండలం పెనగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. పెనగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి స్మృతులు నెమరువేసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. పాఠశాల ఆవరణలో తిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. టీచర్లు హాషం, చలపతిరాజు, విజయలక్ష్మి, మహేశ్వరి, శాంతకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొక్కిలి నారాయణరావు, పొనుగోటి శివ, శ్రీను, మమేష్, ప్రవీణ్, శ్వేత, నవ్య, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి




*పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*
భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఇఫ్టూ భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు యర్రం శ్రీను, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద పిలుపునిచ్చారు. నటరాజ్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులతో వారు మాట్లాడారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్న భవన నిర్మాణ కార్మికులకు ఇల్లు స్థలం లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. వర్షాల కారణంగా కరోనా కారణంగా పనులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు అధికారులోకి వచ్చిన ప్రభుత్వం అయినా తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, భాస్కర్, మల్లేష్, కృష్ణ, రమేష్, గోపి, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి



*తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*
మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో భూక్య నరసింహారావు (48) అనే రైతు గుండెపోటుతో మృతిచెందారు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. భూక్య నరసింహారావు ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించగా నరసింహారావు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. నరసింహారావు మృతితో రామచంద్రాపురం గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నరసింహారావు గతంలో కొత్త వెంకటగిరి ఉప సర్పంచ్‌గా పనిచేశారు.




## జిల్లా స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశాన్ని విజయవంతం చేయండి

**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



నేడు జిల్లా స్థాయి ముఖ్యనేతల బీఆర్ఎస్ పార్టీ సమావేశం తెలంగాణ భవన్ కొత్తగూడెంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. ఈ సమావేశానికి ఎంపీ గాయత్రి రవి, ఎంఎల్సీ, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంఎల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, తాటి వెంకటేశ్వర్లు, వనమా వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలోని ముఖ్యనేతుల, కార్యకర్తలు కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 30 అడుగులు రహదారికి తాత్కాలిక మరమ్మతులు అధికారులు చేపట్టాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



30 అడుగుల రహదారికి తాత్కాలిక మరమ్మతులు అధికారులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామభద్ర ఐటిఐ కాలేజీ పక్క నుండి గాంధీనగర్ కనకదుర్గమ్మ గుడి వరకు 30 అడుగుల రోడ్డు గత పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారని, ఈ రహదారి లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, సంత కూడా ఇబ్బందిగా కొనసాగుతుందన్నారు. బూర్గంపహాడ్ అధికారులు, సారపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ రహదారిపై దృష్టి సారించి, కచ్చా రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఎంఎల్సి దృష్టికి కూడా ఈ రహదారి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ద్వారా తాత్కాలిక డ్రైనేజీ నిర్మాణం చేసి ఈ రహదారికి మోక్షం కలిగించాలని కోరారు. ఈ రహదారి తాత్కాలికంగా నిర్మాణం చేస్తే ఈ ప్రాంత గాంధీనగర్, భాస్కర్‌నగర్, విజయనగర్ కాలనీ వాసులకు ఎంతో ఉపయోపగడుతుందని, ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూల పెల్లి సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఆవుల వెంకటేశ్వరరెడ్డి, మానం సుబ్బారావు, నాగోతు బోజయ్య, కర్రీ తవిడి నాయుడు, తోటమల్ల రమేష్ తదితరులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా బూర్గంపహాడ్ మండలం సారపాక సుందరయ్య నగరంలో మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెం పట్టణంలో ఈనెల 21,22,23 తేదీలలో జరిగే ఐద్వా రాష్ట్ర మహా సభల్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్‌కే.అబిదా, కౌవులూరి నాగమణి, నూర్జాన్, సుశీల, అలివేలు, వెంకటరమణ, పాల్గొన్నారు.

# ఐటీఐ ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్సరమునకు గాను సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలోని పదవ తరగతి పాసైన గిరిజన బాలురు, బాలికలు ఐటిఐ ముత్యాలమ్మ నగర్, మణుగూరు మండలం నందు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లో ప్రవేశాలు కోరుతున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రేడ్ కోర్సులు మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్సుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలని, ఒక సంవత్సరం కాల పరిమితి ఉంటుందని, 40 సీట్లు కలవని, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ కోర్సుకు 10వ తగరగతి పాస్ అయి ఉండి ఒక సంవత్సరం కాల పరిమితి ఉంటుందని, 40 సీట్లు కలవని, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ కోర్సుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలని ఒక సంవత్సరం కాల పరిమితి ఉంటుందని, 20 సీట్లు కలవని, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైర్(మెకానికల్) కోర్సుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలని, రెండు సంవత్సరముల కాల పరిమితి ఉంటుందని, 24 సీట్లు కవలని, అడ్వాన్స్ సిఎన్‌సి మిషన్ టెక్నీషియన్ కోర్సుకు పదో తరగతి పాసై ఉండాలని, రెండు సంవత్సరాముల కాలపరిమితి ఉంటుందని, 24 సీట్లు కలవని, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్



కోర్సుకు పదవ తరగతి పాసై ఉండాలని, రెండు సంవత్సరముల కాల పరిమితి ఉంటుందని, 24 సీట్లు కలవని ఆయన అన్నారు. కావున ఆసక్తి గల ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల 10వ తరగతి పాసైన గిరిజన బాలుర, బాలికలు అడ్మిషన్ కొరకు ఈ నెల 30వ తేదీలోగా ఆన్లైన్ వెబ్‌సైట్‌లో ఆన్లైన్ చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్‌తో మణుగూరు ఐటిఐ నందు హాజరై ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరుతూ పూర్తి సమాచారం కొరకు 9440206990, 9989 637594 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## రూ.60కోట్ల ప్రతిపాదనలు అందజేత

**-మంత్రి కోమటిరెడ్డికు ఎమ్మెల్యే డా.తెల్లం వినతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి వెడల్పు, మరమ్మత్తులకు, ఇతర అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని వారి ఛాంబర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితిని నెలకొన్న సమస్యలను పూర్తిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వివరించి అభివృద్ధి కోసం నిధులు కేటాయించవలసిందిగా వినతిపత్రం పాటుగా రూ.60 కోట్ల ప్రతిపాదనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**-ఆకోజు సునీల్ కుమార్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



శనివారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో జరుగుతుందని ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, గౌరవ రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఉమ్మడి ఖమక్కం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మొచ్చ నాగేశ్వరరావు, బానోతు హరిప్రియ, మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొంటారని ఈ సమావేశంలో భద్రాచలం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, విద్యార్థులు, మహిళల నాయకులకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భద్రాచలం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ కోరారు.

## 25న పాదయాత్ర ప్రారంభం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 25వ తేదీన జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పల్లి సుధాకర్ నేతృత్వంలో జరగబోయే మాలల మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం సారపాక నందు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమాల్లో తుమ్మల కిరణ్ కుమార్, పుట్టిశ్రీను, పిల్లి రవి వర్మ, తుమ్మల రంగయ్య, కొట్టే అనిల్ పాల్గొన్నారు.

# యువత వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భద్రాచలం ప్రభాతవార్త:

నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులపై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్లు ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాది ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వేసులు బాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాళం కల్పిస్తామని,



దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. అనంతరం జేడీఎం మాట్లాడుతూ.. ట్రైలరింగ్ శిక్షణకు 65 మంది దరఖాస్తు చేసుకున్నారని, మష్రూమ్ కల్టివేషన్ శిక్షణకు పదిమంది దరఖాస్తు చేసుకున్నారని, వీరికి రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ ఖమ్మం వారి ద్వారా వైటీసీలో 30 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తేనెటీగల పెంపకం శిక్షణకు 23 మంది దరఖాస్తు చేసుకున్నారని, కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారి ద్వారా భద్రాచలంలో పది రోజులు శిక్షణ అందించడం జరుగుతుందని, బ్యూటీషియన్ శిక్షణకు 16 మంది, ఎలక్ట్రిషియన్ శిక్షణకు 9 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఐటిసి బూర్గంపహాడ్‌లో నెలరోజులపాటు శిక్షణ అందించి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు రూ.12వేలు నుండి రూ.18వేల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, ఐటీసీ సంస్థ నుంచి అనూష, ఉప్పల్, భవిత సెల్ సిబ్బంది మణికుమారి, సమ్మయ్య, కౌన్సిలింగ్‌కు వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మునగసాగుతో ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం

**- జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్లా పెంపకం, కెనాల్‌బండ్ ప్లాంటేషన్, చేపల పెంపకం పుట్టగొడుగుల పెంపకంపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అదనపు కలెక్టర్‌లు వేణుగోపాల్, విద్యాచందనతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, ఈజీఎస్ సిబ్బందితో ఐడీవోసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సేమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాలోని రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలు పండించడానికి ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే ఎకరానికి రూ.20 వేలునుంచి రూ.30 వేలు వరకు మాత్రమే లభిస్తుందని, రైతుకు అధిక లాభం పొందేలా మనం ఉపాధి హామీ పథకం ద్వారా చేయవచ్చని అన్నారు. మునగ సాగు ఎందుకు చేయాలో రైతులకు అవగాహన కల్పించాలని, ఎండాకాలంలో పొలాలు ఖాళీగా ఉంటాయని, ఇప్పుడు వచ్చిన పంట డబ్బులు నుంచి కేవలం రూ.10 వేలు పెట్టుబడి పెడితే మంచి ఆదాయం వస్తుందని అన్నారు. మునగ ఆకు పొడికి కూడా మార్కెట్‌లో డిమాండ్ ఉందని అన్నారు. ఒకవేళ కాయ ముదిరి గింజలు వస్తే ఆ గింజల నుంచి వచ్చే నూనెకు కూడా మంచి డిమాండ్ ఉందని అన్నారు. రైతులకు మునగ పంట అన్ని విధాలుగా లాభదాయకం అన్నారు. మొదటి విడతలో జిల్లాలో పదివేల ఎకరాలు మునగసాగు జనవరిలో చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరు కల్లా మొదటి విడత సాగులో రైతులకు సంబంధించిన వివరాలు, రైతు పేరు, చిరునామా, రైతుకు ఎన్ని ఎకరాలు ఉంది, మునగ సాగుకు అంగీకరించారు, నీటి లభ్యత, బోరు ఉందా, లేదా వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఒకవేళ రైతుకు జాబ్‌కార్డు లేకపోతే జాబ్‌కార్డు ఇప్పించాలని, జిల్లాలో మొక్కజొన్న, పత్తి, వరి, ఆయిల్‌ఫామ్ సాగులో కేవలం మూడు శాతం మునగాగులో చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీవో చంద్రమౌళి, ఏడీఆర్‌డీవో రవి, డీఏవో బాబురావు, ఇండస్ట్రీ య ౦ ల మేనేజర్ పృద్వీలు పాల్గొన్నారు.

------

## ఫిల్టర్‌బెడ్ అమ్మవారి ఆలయంలో అన్నదానం



*రుద్రంపూర్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

దేవీనవరాత్రులు పురస్కరించుకొని టూఇంక్లైన్ ఫిల్టర్‌బెడ్ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఐఎన్‌టీయూసీ సివిల్ పిట్ సెక్రటరీ శనిగరపు కుమారసేఆ్వమి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏజీఎం సివిల్ సీహెచ్ రామకృష్ణ, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్‌లు పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం సివిల్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, పిట్టర్ నాగేశ్వరరావు, పంప్ ఆపరేటర్లు రహీం పాషా, రాంశంకర్, దశరథ్ పాసి, బి.శ్రీనివాసరావు, బస్సీ, వాల్ ఆపరేటర్లు కొమరయ్య, చిట్టిబాబు, రమేష్, ప్రకాష్, జగదీశ్వరరావు, ఏడుకొండలు, ప్రదీప్, నాయకులు, పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, హెల్పర్లకు జీతాలు ఇవ్వాలి



*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

పాల్వంచ మున్సిపాలిటీలోని కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న స్వచ్ఛ భారత్ ఆటో డ్రైవర్లు, హెల్పర్లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆటో డ్రైవర్లు, హెల్పర్లతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. స్వచ్ఛ భారత్ ఆటో డ్రైవర్లు, హెల్పర్లు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, అన్ని మున్సిపాలిటీల్లో చెల్లించిన విధంగానే పాల్వంచ మున్సిపాలిటీలో కూడా వేతనాలు ఇవ్వాలని కోరారు. వారి సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 22వ తేదీన పాల్వంచ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కాకటి హుస్సేన్, రాయల పార్వతి, బత్తుల వెంకటేశ్వరమ్మ, దేవాళ్ల రమణ, వేముల రమణ పాల్గొన్నారు.

## ఐద్వా బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి




*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

పట్టణంలోని ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 21వ తేదీన జరిగే బహిరంగ సభకు ప్రదర్శనగా వేలాదిగా తరలి రావాలని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తీలో ప్రభాతభేరి కార్యక్రమం నిర్వహించారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సందకూరి లక్ష్మీ మాట్లాడుతూ... మహిళలపై జరుగుతున్న అనేక రకాల దాడులు, అత్యాచారాలు జరుగుతున్న సమయంలో మహిళల హక్కుల కోసం, రక్షణ కోసం సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టాలని, ఈ మహాసభలో చర్చించబోతున్నట్లు చెప్పారు. 21వ తేదీ మద్యాహ్నం 2 గంటలకు పాత డిపో నుంచి సూర్యాప్యాలెస్ వరకు ర్యాలీ ఉంటుందని, 3 గంటలకు బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఐద్వా జాతీయ నాయకురాలు బృందా కారత్, జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణి, హస్లీ, కుమారి, సరోజ పాల్గొన్నారు.

## నేడు జిల్లాస్థాయి న్యాయవాద శిక్షణా తరగతులు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*



అఖిల భారత న్యావాదుల సంఘం (ఐలూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ సౌజన్యంతో శనివారం నాడు జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేన్ హాల్‌లో జరగనున్న జిల్లాస్థాయి న్యాయ విజ్ఞాన తరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభిస్తారని ఐలూ జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ - నూతన మేజర్ చట్టాలు అనే అంశాన్ని హైదరాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్‌లో అత్యంత నిపుణుడు యిన పీవీఎల్ఎన్ మూర్తి, మహిళల రక్షణ చట్టాలపై న్యాయ విద్య బోధకురాలు, ఖమ్మంకు చెందిన న్యాయవాది అయిన వావిలాల ఆశయ, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐలూ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ బోధిస్తారని తెలిపారు. జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం, దమ్మపేట బార్ అసోసియేషన్ల పరిధిలోని న్యాయవాదులు ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు.

## శాశ్వత పత్తి మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

**- పత్తి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి**

**- రుణమాఫీ తక్షణమే విడుదల చేయాలి**



*జూలూరుపాడు, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యార్థం గిట్టుబాటు ధరను కల్పించాలని సీపీఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బానోత్ ఇస్రా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ... మండలంలోని అనేక మంది రైతులు పత్తి పంటను ఆగు చేస్తున్నారని, పండిన పంటను అమ్ముకోవడానికి శాశ్వత మార్కెట్ లేక దళారీలు తమ ఇష్టా రాజ్యంగా కొంటున్నారని అన్నారు. మార్కెట్ కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేశారని గుర్తు చేశారు. దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ శాశ్వత మార్కెట్ లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గడిదేశి కనకరత్నం, గార్లపాటి వెంకటి, వల్లమల చందర్‌రావు, పద్దం సుగుణ, జల్లి రాధాకృష్ణ, తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచిని పెంచుదాం.. చెడును తుంచుదాం



*రుద్రంపూర్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

భిన్న మతాలు, విభిన్న సంస్కృతులతో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించే వాతావరణాన్ని చెడగొట్టరాదని రుద్రంపూర్, రామవరం జమాతే ఇస్లామిక్ హింద్ సభ్యులు అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలోని మస్జీద్ ఏ ఖుబా మజ్జీద్‌లో జరిగిన కార్యక్రమంలో మత పెద్దలతో కలిసి మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగిన ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసంను నిరసిస్తూ శుక్రవారం ప్రత్యేక నమాజ్ అనంతరం సమావేశం నిర్వహించారు. ఇస్లాం అంటే శాంతి అని, ద్వేషించే వారిని ప్రేమించాలని, చెడును బలాన్ని ఉపయోగించి ఆపాలని, లేదా కనీసం నోటితో నైనా ఆపాలని ప్రవక్త మహ్మద్ సలల్లాహు అలైహి వసల్లం తెలిపారని కనుక ముస్లీం అనే వారు ఇలాంటి వ్యవహారాలు చూస్తూ ఊరుకోకుండా ఖండించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు ఇక ముందు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సోను సాబ్, జాఫర్, షాకీర్, అజార్, మహ్మద్ రఫీ, రహీం, ఆరీఫ్, శుక్రు సోను, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో అన్నదానం

*కొత్తగూడెం, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

దసరా పండుగ, దేవీ నవరాత్రులు సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఉన్న దుర్గామాత గుడిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జీఎం పర్సనల్ కవితా నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఉద్యోగులకు దగ్గరుండి భోజనాలు వడ్డించారు. అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన బాలబాలికలు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**- జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన పిల్లల పాఠశాలల అభివృద్ధికి ప్రోత్సాహాలు**
**- జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన పీవో**
**- భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ వెల్లడి**

*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*

గిరిజన బాలబాలికలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్







పిలుపునిచ్చారు. పాల్వంచ కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటీడీఏ జోనల్ స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకరంగా పాఠశాలల అభివృద్ధికి రూ.50 వేలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా పాల్గొంటుంటే మానసిక పరిపూర్ణత సాధ్యమవుతుందని అన్నారు.



ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. బాల బాలికలు ప్రతీరోజు ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి అందులో నైపుణ్యత పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతీ పాఠశాలకు క్రీడా పరికరాలు పంపిస్తామని వెల్లడించారు. గిరిజన విద్యాసంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ప్రతీ ఆదివారం ఇకనుంచి వినూత్న కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ జ్యోతి వెలిగించింది. క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా బంధనాన్ని స్వీకరించి క్రీడాకారులతో ప్రజ్ఞిత్తి చేయించారు. ఆర్చరీ, వాలీబాల్ పోటీలను పీవో స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, రాధమ్మ, చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

### బిఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

*ములకలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



నేడు అనగా 19వ తేదీ శనివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరుగు బిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అధిష్ఠానం ఆదేశాల మేరకు నేడు జిల్లా పార్టీ కార్యాలయంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన నేడు జిల్లా స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరావు, ఇతర మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు హాజరౌతారని కావున మండలంలోని పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించాలి: కొత్వాల



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కుంటినాగులగూడెంలో ఏర్పాటు చేసిన శుభ ఫిల్లింగ్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. నిర్వాహకులు ముప్పాళ్ల పద్మ, జాస్తి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ పూజలో కొత్వాల పాల్గొన్నారు. అతి సామానునఉయడికి కూడా వాహనం నిత్యావసరమైన పరిస్థితుల్లో క్వాలిటీ, క్వాంటిటీ ముడి సరుకును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రంగా కిరణ్, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కందుకూరి రాము, దారా చిరం జీవి, పైడిపల్లి మహేష్,పులి సత్యనారాయణ, పిట్టల రాము, మాలోత్ కోఠి నాయక్, శాంతివర్ధన్, అజిత్, సామా వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

*జూలూరుపాడు, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, మెమోరాండం ఇవ్వడం జరిగింది. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ మాట్లాడుతూ... రైతులు వేసిన పంట చేతికొచ్చే తరుణంలో మార్కెట్‌లో దళారులచే దోపిడీకి గురవుతున్న తరుణంలో ప్రభుత్వాలు రైతుల పట్ల అనుసరిస్తున్న తీరును చూస్తే రైతు తెచ్చిన అప్పు కూడా తీర్చలేని పరిస్థితిలో ఉందని గుర్తు చేశారు. రైతు వేసిన పంటకు అయినా పెట్టుబడికి లెక్కగట్టి ప్రభుత్వం అందుకు అనుగుణంగా గిట్టుబాటు ధర లక్పించాలని కోరారు. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని కోరారు. పత్తి క్వింటాకు రూ. 10 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదులాపుం గోపాలరావు, లింగాల వీరభద్రం, రాయల సిద్దు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, ఇర్పా రాజు, వెంకటమ్మ, గోపమ్మ, సోడెం నరసింహారావు, కృష్ణ, కల్తీ శేఖర్, తాటి నరసింహారావు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

**- ఐటీడీఏ పీవో రాహుల్**

*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డివిజన్ లెవల్ బాల బాలికల ఆటలపోటీలను శుక్రవారం స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఐటీడీఏ పీవో రాహుల్ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని ఏడు డివిజన్లలో ఉన్న విద్యార్థులు వచ్చేనెల 18, 19 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలకు ఎంపికలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ







సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి పీవో మాట్లాడుతూ... విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమనే ఈ క్రీడల వల్ల విద్యార్థులు పోరాట పటిమను అలవాటు చేస్తాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ పోటీల్లో క్రీడలు సెలక్షన్లు పారదర్శకంగా నిర్వహించాలని, సెలెక్ట్ అయిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఆడి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని, ఆటలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని, నిత్యం వ్యాయామం చేయడం అవసరమని సూచించారు. క్రీడాకారులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ తదితర క్రీడలను నిర్వహించారు. గిరిజన సంక్షేమశాఖ డీడీ మణెమ్మ, క్రీడల అధికారి గోపాలరావు, వెంకటనారాయణ, రాంబాబు, నాగేశ్వరరావు, నెహ్రు, ఏటీడీవోలు చంద్రమోహన్, జహీరుద్దీన్, అశోక్‌బాబు, హెచ్ఎం రామారావులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

**డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

*చుంచుపల్లి, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

జిల్లాలోని చుంచుపల్లి మండలం గౌతంపూర్ పంచాయతీలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం సింగరేణి సేవా సమితిలో ప్రగతి గ్రామ సమాఖ్య వీవోఏ పద్మ ఆధ్వర్యంలో





డ్వాక్రా మహిళలకు డ్రగ్స్, మహిళా భద్రత, సైబర్ నేరాలు, డయల్ 100పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మహిళల భద్రత తమ బాధ్యత అని, మహిళలకు పలు సలహాలు, సూచనలు చేశారు. షీ టీమ్ పని విధానం, మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. పలు సూచనలు చేశారు. మహిళా రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, ఆన్‌లైన్ వేదింపులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్సై సెల్వరాజ్, బ్లూకోల్ట్స్ రాజా, వెంకటేశ్వర్లు, గన్‌మెన్ చంద్రశేఖర్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

నేడు కరకగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కరకగూడెం విద్యుత్ ఏఈ నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం సబ్‌స్టేషన్‌లో మరమత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మండలంలో విద్యుత్ నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## పని వేళలు మార్పు వల్ల కార్మికులకు ఇక్కట్లు

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగనిల్లో పనివేళలు మార్పు చేయడంతో కార్మికులు ఇక్కట్లు పడుతున్నారని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. యాసమాన్యంతో కుమ్మక్కైన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కొత్తగా పనివేళలు మార్పు చేసి కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికికైన యాజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కార్మికుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుని షిఫ్ట సమయాలు మార్పు చేయాలని ఆయన కోరారు. ఏరియాలో నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఎంత ముఖ్యమో కార్మికుల ప్రయోజనాలు అంతే ముఖ్యమని ఆయన తెలిపారు.

## మకరతోరణం విరాళం

*అశ్వాపురం,అక్టోబర్18,ప్రభాతవార్త:*



మండలకేంద్రంలోని సూదిరెడ్డి విజయేందర్‌రెడ్డి-విష్ణుకుమారి దంపతుల కుమారుడు కుమార్తె ముకేశ్‌రెడ్డి,మృదులరెడ్డి వారి కుమారునికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా మణుగూరు సాయినగర్‌లోవున్న శ్రీ విజయ విఘ్నేశ్వరస్వామి,శ్రీ సాయిబాబా ఆలయాలకు శుక్రవారం 1,96,000రూపాయల విలువైన 2కిలోలవెండి మకరతోరణం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటిసభ్యులు దోసపాటి నాగేశ్వరరావు,ఆలయ అర్చకులు వి సంతోష్,పవన్‌కుమార్ శర్మ,కె సాయిగణ శర్మ ఆలయ గుమస్తా దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఏజెన్సీలో గౌడ సొసైటీలు పునరుద్ధరించాలి

*మణుగూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:*

ఏజెన్సీలోని గౌడ సొసైటీలను పునరిద్ధరించాలని గౌడ సంఘం పినపాక నియోజకవర్గం సమన్వయ కమిటి అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం స్నేహ గార్డెన్స్‌లో జరిగిన నియోజకవర్గ గౌడ సంఘం సమన్వయ కమిటి సమావేశంలో పాల్గొనిమాట్లాడుతూ గౌడ కులస్తులు కేవలం కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని,కులవృత్తిని నమ్ముకున్న గౌడ్‌లకు ఆదరణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కొనసాగిన సొసైటీలు మూత పడటంతో గౌడ కులస్తుల జీవనం అస్తవ్యస్తంగా మారిందని,1950,56,చట్టం ప్రకారం 342జీఓ 2014,15ప్రకార గౌడ కులస్తులను ఎస్టీ జాబితాలో కలిపి ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండాల, మర్కోడు, పినపాక, జానంపేట, మణుగూరు మండలాలల నాయకులు పాల్గొన్నారు.

# మణుగూరు-ఏటూరునాగారం రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

**పినపాక ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :*



మణుగూరు-ఏటూరునాగారం రోడ్డు మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (బీటీపీఎస్) వరకు రోడ్డు గంతలమయంగా మారడంతో శుక్రవారం ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఇప్పటికే ప్రమాదకర గుంతల్లో వాహనదారులు పడి అనేక మంది తీవ్రంగా గాయపడడంతో పాటు మృత్యువాత పడ్డారు. దీంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతుల పనులు నిర్వహించారు. మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు రోడ్డు విస్తరణతో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 20 కోట్ల అంఛనా వ్యయంతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం ప్రయాణికులు, వాహనదారుల సౌకర్యార్థం కోసం రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా సౌకర్యం ఏర్పాటు చేసినందుకు వాహాహన దారులు, ప్రయాణికులతో పాటు మండల ప్రజలు ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సు పోరాటాలు

**-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి త్యాగరాజన్**

*మణుగూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:*



సింగరేణి కార్మికుల శ్రేయస్సు,హక్కుల కోసం పోరాడంటలో ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా ముందుంటుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి త్యాగరాజన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు ఏరియా ఐఎన్‌టీయూసీ ప్రధాన ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరాజు అధ్యక్షతన నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. అందుకు ఉదాహరణగా మణుగూరు నుండి ఫిట్టర్స్ కొత్తగూడెం ట్రాన్స్‌ఫర్ అయినా మణుగూరులో పోస్టింగ్ ఇచ్చామని తెలిపారు.కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐఎన్‌టీయూసీ ఇచ్చిన 6హామీలను నెరవేరుస్తామని,కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల రూపాయల బోసన్ చరిత్రలో నిలిచిపోయే ఒప్పందమన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు,పిట్ కార్యదర్శి చౌదరి,బానోత్ కృష్ణ, ముక్తేశ్వరరావు, సంతోష్, చరణ్, రామకృష్ణ,రాము,అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**-మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ ప్రభుత్వవిప్,మాజీ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అధ్యక్షతన శనివారం(నేడు)కొత్తగూడెంలోని తెలంగాణ భవన్‌లో జరిగే జిల్లా స్థాయి ముఖ్యనాయకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని మణుగూరు మాజీ జెడ్‌పీటీసీ పోశం నర్సింహారావు పిలుపునిచ్చారు.త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసేందుకు,పార్టీకి పూర్వవైభవం తీసుకొని రావడానికి ప్రతి నాయకుడు,కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు,జెడ్‌పీటీసీలు,సర్పంచులు,సహకార సంఘాల అధ్యక్షులు,మార్కెట్ కమిటి చైర్మన్లు,రైతు సమన్వయ కమిటి చైర్మన్లు,వార్డుసభ్యులు,మహిళా అధ్యక్షులు,యువజన అధ్యక్షులు,ఎస్సీ ఎస్టీ బిసి సంఘాల అధ్యక్షులు టిబిజికెఎస్ పీఆర్‌టీయు సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## ఏటిసిలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:*



మణుగూరు ప్రభుత్వ ఐటిఐలో నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్‌డ్ టెక్నోలజీ సెంటర్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఏటిసిలో ఆరు కోర్సుల్లో శిక్షణకు ప్రవేశాలు జరుగుతున్నాయని,యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటిసిలను ఏర్పాటు చేసిందన్నారు. ఏటిసి ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యాన్ ఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1సంవత్సరం)ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్‌డన టూల్స్(1సంవత్సరం)బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయ్యర్(మెకానికల్ 2సంవత్సరాలు)కోర్సులలో ప్రవేశాలు జరుగుతున్నాయని,పదవతరగతి చదివిన విద్యార్థులు ఐటీఐలో నేరుగా ప్రవేశం పొందవచ్చని, పినపాక నియోజకవర్గంలోని యువతీ యువకులు ఈ అవకాశానినన సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూళ్ళపై చర్యలు తీసుకోవాలి

*మణుగూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:*



మణుగూరులో అధిక ఫీజులు వసూళ్ళు చేస్తున్న కొన్ని ప్రైవేటు పాఠశాలలపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు శుక్రవారం మండల విద్యాశాఖాధికారిణి స్వర్ణజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరులోని ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలు విద్యనభ్యసించాలంటే తల్లిదండ్రులు చదువు కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం ప్రోత్సహించినా ఆశించిన స్థాయిలో విద్యాభోదన జరగడంలేదని,ఆర్థిక వెసులుబాటు లేకపోయినా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించాలనే తపనతో అప్పులుచేసి మరీ చదివిస్తున్నారని అన్నారు.పాఠ్యపుస్తకాలు సైతం తాము సూచించిన షాపుల్లోనే కొనుగోలు చేయాలని కొంతమంది ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆదేశిస్తున్నారని,గాలి వెలుతురు సరిగా లేని గదుల్లో విద్యాభోదన జరుగుతుందని అధికారులు స్పందించి కనీస వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏటిసి ప్రవేశాలు త్వరితగతిన పూర్తి చేయాలి

*మణుగూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:*

మణుగూరు ఐటిఐలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉపాధి మరియు శిక్షణ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్‌వికె నగేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఐటిఐను సందర్శించిన ఏటిసి ప్రవేశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏటిసిలోని 6కోర్సులలో ఇప్పటివరకు జరిగిన ప్రవేశాలను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన వాటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఏటిసి వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు వుంటుందని,ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయన్నారు.ఇటువంటి కోర్సులను యువత సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఐ ప్రిన్స్‌పాల్ బడుగు ప్రభాకర్,టివో జి రవి,సూపరింటెండెంట్ టిఎన్ జ్యోతిరాణి,సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇస్తార్,ఏటివోలు ఎం శ్రీనివాసరావు,జివి కృష్ణారావు,నరసయ్య,వేణుగోపాల్ నాయుడు, ప్రైవేటు ఐటిఐ యాజమాన్యాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థాన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

*-రాముడి పేరు చెప్పి రోడ్డు మీదకు లాగకండి*
*-నష్టపరిహారం షాపుల యజమానులకైతే .. వ్యాపారుల పరిస్థితి ఏంటి ?*
*-చిరువ్యాపారుస్తులకై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి*
*-ప్రత్యేక కాంప్లెక్స్‌ను నిర్మించి ఇవ్వండి*
*-భూసేకరణ చట్టం 2013 ప్రకారం తీవ్రంగా నష్టపోతాం*
*-న్యాయం చేయకపోతే కోర్టును ఆశ్రయించక తప్పదు*
*-గ్రామసభలో మొర పెట్టుకున్న భద్రాద్రి దేవస్థాన పరిసర ప్రాంత ప్రజలు,వ్యాపారస్తులు*





భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణబద్ధులయ్యారు. ఈ మేరకు దేవస్థాన అభివృద్ధికి మొదటి విడతగా రూ.60కోట్లను సైతం మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలంటే దేవస్థానాన్ని విస్తరించాల్సి ఉంది. ఈ తరుణంలో స్థల సేకరణకు ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా శుక్రవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మరియు భద్రాచలం పంచాయతీ ప్రత్యేక అధికారి బీ.రాహుల్ అధ్యక్షతన గ్రామసభను స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు.

గ్రామసభలో దేవస్థాన పరిసర ప్రాంత ప్రజలు, వ్యాపారస్తులు మాట్లాడుతూ .. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధి చెందుతుందంటే స్థానికులుగా మాకంటే ఎక్కువ ఎవ్వరూ ఆనందించరని, కానీ తరతరాలుగా రామయ్య పాదాల చెంత చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అటువంటి మమ్మల్ని వెళ్లగొట్టి అన్యాయం చేయవద్దని వాపోయారు. గతంలో కూడా దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి స్థల సేకరణ సాకుతో భూములను తీసుకున్నారని, కానీ ఎటువంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. రామభక్తులు దర్శనానికి వచ్చి తరుణంలో వాటికి మరుగుదొడ్లు సైతం సరిపోను లేక అనేక అవస్థలు పడ్డారని ఇటువంటి కనీస అవసరాలకు సంబంధించిన చర్యలు తీసుకోలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి స్థలం అడుగుతున్నారని స్థలం ఇవ్వడానికి సంకోచించడం లేదని, కానీ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం ద్వారా నష్టపరిహారం చెల్లిస్తామని అధికారులు చెప్తున్నారని, దీంతో మేము భారీగా నష్టపోతామని వాపోయారు. ఇటీవల ఆర్డీవో దామోదర్‌రావు స్థల పరిశీలన క్రమంలో భూమిని నష్టపోయే బాధితులలో కొందరితో మాట్లాడారని, కొందరికి గజానికి రూ.31వేలు, మరికొందరికి గజానికి రూ.20వేలు ఇస్తామని చెప్పారు.అదేవిధంగా 70 గజాల స్థలం ఇవ్వడం జరుగుతుందని అన్నారని, 70 గజాల స్థలంలో రెండు గదుల ఇంటి నిర్మాణం అయినా అవుతుందా అని ప్రశ్నించారు. కొందరు స్థల బాధితులు ఆగ్రహించి కోర్టుకు వెళ్తామని నిర్ణయించుకుంటున్నట్లు తెలియజేశారు.

**-రాముడి పేరు చెప్పి రోడ్డు మీదకు లాగకండి**

ప్రభుత్వం మంజూరు చేసే నష్టపరిహారం షాపు యజమానులకు చెందుతుందని, కానీ షాపులకు అద్దెలకు తీసుకుని అమ్మకానికి సరుకులు భారీగా తెచ్చి నిల్వ ఉంచామని, కరోనా కారణంగా దెబ్బతిన్నామని ఇప్పుడిప్పుడే ఆ దెబ్బ నుంచి కోలుకుంటున్న తరుణంలో గోదావరి వరదల కారణంగా భక్తులు రాని కారణంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో మమ్మల్ని పంపించడం సమంజసం కాదని కలత చెందారు. రాముడి పేరు చెప్పి రోడ్డు మీదకు లాగవద్దని వేడుకున్నారు. చిరు వ్యాపారులకు కూడా ప్యాకేజీ అందించాలని, అసలైన వ్యాపారులను గుర్తించి ఒక ప్రత్యేక కాంప్లెక్స్ ను కట్టించి వారికే కేటాయించాలని, దాని నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వమే చూసుకోవాలని కోరారు. అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ ... ఎవరికి అన్యాయం జరగకుండా ప్రజలందరి అమోగ్యయోగంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**-మీ వినతులను ఉన్నతాధికారులకు నివేదిస్తాం .. ఆర్డీవో**

అనంతరం ఆర్డీవో దామోదర్‌రావు మాట్లాడుతూ .. ఇటీవల భూమిని నష్టపోయే బాధితుల వద్దకు వెళ్ళడం జరిగిందని అన్నారు. వారికి ఇండ్లు స్థలం ఎక్కడ కేటాయిస్తాం, నష్టపోయే ఇంటి విలువ ఎంతనో అంత నష్టపరిహారం, స్థల నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎంత ఇస్తామో వివరించడం జరిగిందని అన్నారు. కొందరు తమ సందేహాలను వ్యక్త పరిచారని, ఆ సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని అన్నారు. గ్రామసభలో పలువురు పార్టీ నాయకులు, భూములు కోల్పోయే బాధితుల వినతులను లిఖిత పూర్వకంగా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అన్నారు. తదానంతరం వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాసరావు,డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి చెరుకుమిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎవరు ..?

**-భద్రాద్రి కాంగ్రెస్ శ్రేణుల వింత పోకడ**

**-జిల్లా బాస్‌కు తలనొప్పిగా మారిన వైనం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎవరు అన్న సందేహం స్థానిక ప్రజలను వెంటాడుతుంది. మండల పార్టీ శ్రేణుల వింత పోకడతో జిల్లా బాస్‌కు తీరని తలనొప్పిగా మారిందని ఆ పార్టీ నేతలే గుసగసలాడుతున్న తరుణంలో శుక్రవారం జరిగిన ఘటన మరింత ఆధ్యం పోసిందనే చెప్పవచ్చు. ఈ ఘటన భద్రాద్రిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాలలోకి వెళితే .. ఇటీవల జరిగిన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల అనంతరం పార్టీల మండల అద్యక్ష, కార్యదర్శులలో జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ప్రక్షాళన చేసి నూతన అధ్యక్ష, కార్యదర్శులను నియమించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్న అది జీర్ణించుకోలేని మాజీ మండల అధ్యక్షుడు నేనే అసలైన మండల అధ్యక్షుడిని అంటూ ప్రచారం చేసుకుంటున్నాడని జిల్లా అధ్యక్షుడికి అనేక సార్లు ఫిర్యాదులు వెళ్లినట్లు వినికిడి. తాజాగా శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధి కొరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి బీ.రాహుల్ సమక్షంలో జరిగిన గ్రామసభకు ఆ మాజీ మండల అధ్యక్షుడు హాజరు కాగా తాజా మండల అధ్యక్షుడు కాలికి గాయం అవ్వడంతో గైర్హాజరయ్యాడు. గ్రామసభలో మాట్లాడడానికి మాజీ అధ్యక్షుడికి అవకాశం రావడంతో ... ఇది ప్రజా ప్రభుత్వం అందరికి న్యాయం జరుగుతుంది, భద్రాద్రి అభివృద్ధినే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అంటూ ప్రసంగిస్తూ చివర్లో బాధితులందరికి న్యాయం జరగాలని మండల ప్రెసిడెంట్‌గా కోరుకుంటున్నానని అన్నారు. దీంతో అక్కడే ఉన్న సదరు నాయకులు మాజీ అనడం మరిచి ఉంటాడని వారికి వారే సర్ది చెప్పుకున్నారు. అయితే చివరికు పత్రికలకు సైతం పంపిన పత్రిక ప్రకటనలో కూడా మండల అధ్యక్షుడిగా అంటూ వ్యాఖ్యానించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యారు. ఈ విషయాన్ని జిల్లా బాస్ పొదెం వీరయ్య సీరియస్‌గా తీసుకోవాలని ఒత్తిడికి గురి చేస్తున్నట్లు వినికిడి. ముందుగానే ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతోనే ఇప్పుడు ఒక ఐఏఎస్ అధికారి, ఆర్డీవో, తదితర ప్రధాన అధికారుల ముందు మండల అధ్యక్షుడిగా ధీమాగా చెప్పుకున్నాడని, ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు సమాచారం. దీంతో జిల్లా బాస్ గరం అయినట్లు కాంగ్రెస్ పార్టీలో గుసగసలు వినిపిస్తున్నాయి.

## ఆర్థిక సాయం చేసి భర్త ప్రాణాలు కాపాడాలని భార్య వేడుకోలు

మునగాల ప్రభాతవార్త:

మునగాలలో గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై హైదరాబాద్ నీలాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భర్త లంజపల్లి సైదులుకు ఆర్థికంగా సహాయం చేసి ప్రాణాలు కాపాడాలని లంజపల్లి మహేశ్వరి కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లంజపల్లి సైదులు మహేశ్వరి దంపతులు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి విధి వక్రకరించింది. కుటుంబ పెద్ద లంజపల్లి సైదులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం చేపిస్తూ సైదులుకు చెందిన ఉన్న ఇంటిని రెండున్నర లక్షలకు అమ్మేసి వారం రోజుల్లో 5 లక్షలపైగా హాస్పటల్‌కు చెల్లించి వైద్యం చేపించారు. ఇంకా ఆరు లక్షల పైగా వైద్య చికిత్స ఖర్చులు ఉంటాయని డాక్టర్లు తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంచాలి



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 18:

పోలిస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌ను ఆయన శుక్రవారం సందర్శించి వారు మాట్లాడుతూ.... పోలిస్ అధికారులు, సిబ్బంది



ప్రజలతో మర్యాదపుర్వకంగా వ్యవహరించాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై నిఘా పెంచాలని, దీంతో నేరల శాతం తగ్గుతుందని తెలిపారు.అక్రమ ఇసుక రవాణా, గంజాయి రవాణా విక్రమయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారనికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా టేకులపల్లి పోలిస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ బస్‌స్టాప్, పోలిస్ స్టేషన్‌లో షెడ్లు, టేకులపల్లి బోడ్ ఎక్స్ రోడ్‌లో సెంటర్ . ముత్యాలంపాడ్ క్రాస్ రోడ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమరాలులను ప్రారంభించారు. పోలిస్ స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. పోలిస్‌స్టేషన్ పరిసరాలను చూసి టేకులపల్లి పోలిసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ పోగుల సురేష్,బోడు ఉఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రిపోర్టర్‌పై దాడి ఏడుగురిపై కేసు నమోదు

ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 18:



ఇల్లందులో పాత కక్ష్యల నేపథ్యంలో రిపోర్టర్‌పై జరిగిన దాడిలో ఏడుగురిపై కేసు నమోదు అయిన సంఘటన ఇల్లందు పోలిస్ స్టేషన్‌లో శుక్రవారం జరిగింది. ఇల్లందు సీఐ బత్తుల సత్యనారయణ తెలిపిన వివరాల ప్రకారం... ఇల్లందు మండలంలోని రాగబోయినగూడెం గ్రామానికి చెందిన నిట్ట సుదర్శన్ అనే రిపోర్టర్ గురువారం రాత్రి 11గంటలకు ఖమ్మం వెళ్లుటకు ఇల్లందు పట్టణంలోని జగదాంబ గుంపు వారి బంధువుల వద్దకు బైక్‌పై వెళ్తున్న క్రమంలో ఐదుగురి అతడిని వెంబడించి దాడి చేశారు. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ఇల్లందు ప్రభుత్వ హస్పిటల్‌కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఓ ప్రవేటు హస్పిటల్‌కి తరలించారు.భాదితుడి ఫిర్యాదు మేరకు వంశీ, ప్రేమ్, ఉదయ్, యాకుబ్, ప్రసాద్, అనిల్, నాగేశ్వరరావులపై కేసు నమోదు చేసినట్లు సీఐ సత్యనారయణ తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## -గాంధీనగర్‌లో కాటన్ సెర్చ్

## -డి.ఎస్.పి.సతీష్ కుమార్



<u>బూర్గంపహాడ్ ప్రభాతవార్త:</u>

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి సతీష్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్



పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ గాంధీ నగర్‌లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ నగర్‌లోని ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది. మొత్తం 210 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకోవడమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్ కుమార్, బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ విజయ, స్పెషల్ పార్టీ సిబ్బంది 70 మంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు పైకప్పు దగ్ధం

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>

మండల పరిధిలోని తూరుబాక గ్రామానికి చెందిన బోరం వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి చెందిన పూరిల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పైకప్పు దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూరిల్లు పైకప్పుపై మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ప్రజలు గమనించి మంటలను అదుపు చేశారు. దీంతో ఇంటిపై కప్పు భాగం కాలి దగ్ధమైంది.

### విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత చికిత్స శిబిరం

<u>క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 18, ప్రభాతవార్త :</u>

ఖమ్మం నగరంలోని విశ్రాంత పోలీసు అధికారులకు శుక్రవారం ఉచిత చికిత్స శిబిరం నిర్వహించారు. స్తంభాద్రి ఆసుపత్రిలో గుండె, నాడీ వ్యవస్థల వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్షతేజ, డాక్టర్ గట్టినేని సురేష్‌లు ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత పోలీసు అధికారులు వృద్ధాప్య, సంబంధిత సమస్యలతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ అభ్యర్థన మేరకు నిర్వహించిన వైద్య శిబిరంలో ఆరోగ్యానికి సంబంధించిన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పిఆర్‌వో ఇషాక్ పాషా, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు అదృశ్యం నేడు లభ్యం

## సాగర్ కాల్వలో మృతదేహం వెలికితీత

<u>క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 18, ప్రభాతవార్త :</u>

ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురం పవర్ ప్లాంట్ వద్ద నాడు అదృశ్యమైన వ్యక్తి మృతదేహం నేడు శుక్రవారం లభ్యమైంది. టేకులపల్లి డబల్‌బెడ్‌రూమ్ ప్రాంతంలో నివసిస్తున్న తేజావత్ చరణ్ వంటిమీద ఉన్న దుస్తుల ఆధారంగా కుటుంబ సభ్యులు గుర్తించారు. సాగర్ కాల్వ ప్రాంతంలో మృతదేహాన్ని కనుగొన్న ఆ ప్రాంత వాసులు అన్నం ఫౌండేషన్‌కు సమాచారాన్ని అందించారు. ఈ నెల 15వ తేదీన





ఇంటి నుండి బయటకు వెళ్లిన చరణ్ అనే వ్యక్తి తొలుత గోపాలపురం సాగర్ కెనాల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తిగా కనుగొన్న విషయం తెలిసిందే సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి అన్నం ఫౌండేషన్ సహకారంతో సాగర్ కాల్వలోకి దిగి మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది సమక్షంలో ఒడ్డుకి చేర్చారు. ఈ మేరకు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్య శాల మార్చురికి తరలించి భద్రపరచారు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ప్రాజెక్టుతో నష్టపోతున్న రైతాంగానికి నష్టపరిహారం పెంచాలి

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 10 నెలలు కావస్తున్నా ఇంత వరకు సీతమ్మసాగర్ ప్రాజెక్టు వలన భూములు కోల్పోతున్న రైతాంగానికి నష్టపరిహారం పెంపు విషయంలో ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వకపోవడం దురదృష్టమని భూములు కోల్పోతున్న రైతాంగానికి నష్టపరిహారం పెంచాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ నాయకుడు, సీతమ్మసాగర్ భూ నిర్వాసిత రైతాంగ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు డిమాండ్ చేశారు. గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి సీతమ్మసాగర్ ప్రాజెక్టు కింద నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.8లక్షలు చెల్లించి చేతులు దులుపుకుందని, గత మార్చి నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మణుగూరు పర్యటనలో సీతమ్మసాగర్ రైతాంగ సమస్యల కోసం ఒక మెమోరాండం ఇచ్చామని, రైతులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన ఇంత వరకు రైతులకు నష్టపరిహారం పెంపు విషయంలో చర్యలు తీసుకోలేదని ఎకరానికి రూ.26లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఏకలవ్య పాఠశాలలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సందర్శన



<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిభిరాన్ని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.చైతన్య సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ... విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తాజా ఆహారాన్ని, మంచినీటిని స్వీకరించాలని, రోజుకు సుమారు 4 నుంచి 5 లీటర్లు మంచినీరు త్రాగాలని, ఆరోగ్య పరమైన ఏ సమస్య వచ్చినా హస్టల్‌లో ఉన్న ఏఎన్ఎమ్‌కు గాని, సమీపంలో ఉన్న పీహెచ్‌సీకు వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం ఏకలవ్య సిబ్బందితో మాట్లాడుతూ.. హస్టల్ పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ సిబ్బంది హెచ్.వీ ఈశ్వరమ్మ, ఏఎన్‌ఎం దుర్గాదేవి, తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో సీపీఐ సీనియర్ కార్యకర్త మృతి

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



దుమ్ముగూడెం మండలంలోని పాతబండారుగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ కార్యకర్త చిన్నబ్బి (66) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్, సందర్శించి మృతదేహానికి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నబ్బి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మంత్రి కోమటరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జారె

<u>దమ్మపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:</u>



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంత్రికి వివరించారు. పలు బిటి రోడ్లు, అంతర్గత రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల అభివృద్ధికై నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. అదే విధంగా పలువాటికి చెందిన ప్రతిపాదనలు అందజేశారు. వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకటరెడ్డి తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృసిచేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తానని అన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి



<u>అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:</u>

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్‌మీడియట్ విద్య అధికారి హెచ్‌ఎం వెంకటేశ్వరావు ఆకస్మికంగా తనికీ చేశారు. శుక్రవారం ఉదయం కళాశాల అసెంబ్లీ సమావేశాన్ని ఆయన సందర్శించి అనంతరం కళాశాలలో రికార్డులు పరిశీలించారు. ఈ క్రమంలో కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభివృద్ధికి పలు సూచనలు సలహాలు అందజేశారు. విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి, కళాశాల ఉత్తీర్ణత పలితాలు పెంచడానికి, రాబోవు విద్యా సంవత్సరం విద్యార్థుల ప్రవేశాలను పెంచడానికి అధ్యాపకులు కృషిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఎజిఎండిఅరవింద్,కళాశాలఅధ్యాపకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుతాం

### -మండల జనసేనపార్టీ ఉపాధ్యక్షుడు చందు

<u>దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 18 ప్రభాతవార్త :</u>

రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో జనసేనాని పార్టీ తమ సత్తా చాటుతామని, అన్ని పంచాయితీలలో తమ అభ్యర్థులను నియమించి ఎన్నికల బరిలో నిలుస్తామని జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు జంగా చక్రధరరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు మాట్లాడుతూ జనసేన అధిష్టాన నాయకుల ఆధేశానుసారం ప్రతి పంచాయితీలోను, ఎంపిటిసి,జడ్‌పిటిసి ఎన్నికలలో తమ మార్క్ చూపాలని నిర్ణయించారని, ముక్యంగా మందలపల్లి పంచాయితీలో వార్డు నంబర్ నుండి సర్పంచ్ వరకు అన్ని కేటగిరిలలో అభ్యర్థులను ఎన్నికలకు సన్నాహం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని స్థానాలు గెలిచాయనేది కాకుండా ఎన్నికలలో జనసేన పార్టీ జెండా కనిపించడమే తమ అభిమతమని, అలాగే జనసేన గెలుపే తమ గెలుపని భావించే యువత పార్టీకి అండగా ఉన్నారని తెలిపారు. జనసేనతో పాటుగా మిత్రపక్షాలు ఏవైనా కలిసివస్తే అధిష్టాన నిర్ణయం ప్రకారం ముందుకు సాగిపోతామని , స్థానిక సంస్థల ఎన్నికలలో ఖచ్చితంగా గెలుపు సాధిస్తామని ధృమా వ్యక్తం చేశారు.

# తుఫాన్ హెచ్చరికలతో పత్తి రైతుల్లో ఆందోళన

## ఇప్పటికే భారీగా నష్టపోయిన రైతులు

*కారేపల్లి,అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. సింగరేణి మండలంలో మెట్టపంటగా సాగు చేసిన పత్తి రైతుల పరిస్థితి నేడు ఆగమ్య గోచరంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తోడుగా వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు చేస్తున్న క్రమంలో చేతికి అందిన పత్తి దెబ్బ తినడంతో ఏం చేయాలో రైతులకు అర్థం కావడం లేదు. తుఫాన్ హెచ్చరిక పత్తి రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. పత్తి పంట చేతికొచ్చిన సమయంలో వర్ష సూచన అన్నదాతలను ఆందోళన గురి చేస్తుంది. సింగరేణి మండల వ్యాప్తంగా పత్తి సాగుపై రైతులు గత కొన్నేళ్ళుగా అమితాశక్తిని చూపుతున్నారు. వ్యవసాయాధికారుల అంచనాల ప్రకారం మండలంలో 13వేల ఎకరాలకు పైగా పత్తి సాగు చేసినట్లు తెలుస్తుంది. ఇందుకు గాను రైతన్నలు రూ. లక్షలాది పెట్టుబడి పెట్టారు. రైతులు సాగు చేసిన పత్తి పంట ప్రస్తుతం చేతికొస్తోంది. మండలంలో ఆయా ప్రాంతాల్లో



ఇప్పటికే కొంతమంది రైతులు పత్తిని తీస్తున్నారు. ఈ తరుణంలో వర్షాలు వస్తున్నట్లు వాతావరణ శాఖాధికారులు పేర్కొంటున్నారు. 3 రోజుల పాటు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలపడంతో రైతన్నల గుండెల్లో గుబులు రేగింది. వర్షాలు కురిస్తే పత్తికాయలు మురిగిపోవడమే గాక, చేతికొచ్చిన పత్తి సైతం నాణ్యత తగ్గి, రంగు మారుతుందన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. దీంతో ఈ ఏడాది కూడా అతివృష్టి వల్ల తాము నస్టాల పాలౌతామోనన్న అనుమానాన్ని రైతన్నలు వ్యక్తం చేస్తున్నారు.

– ఈ సమయంలో వర్షాలు వస్తే నష్టమే....

బాధిత రైతు ఈ సమయంలో వర్షాలు పడితే పత్తికాయలు మురిగిపోతాయి. పత్తి రంగు మారుతుంది. దీంతో మార్కెట్లో ధర రాక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందది. ఎకరా పత్తిపంట సాగు చేసేందుకు దాదాపు రూ. 25వేల నుంచి రూ. 30వవేల వరకు ఖర్చు వస్తుంది. పంట చేతికొచ్చే సమయంలో వర్షం కురిస్తే పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశాలు ఇవ్వని మాదారం గ్రామానికి చెందిన బుచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం



*వైరా, అక్టోబర్18,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వల్లాపురంకు చెందిన ఎంబిబిఎస్ సెకండియర్ చదువుతున్న మాగంటి మధురకు కాలేజ్ ఫీజు నిమిత్తం రూ.10వేలను డాక్టర్ కాపా మురళీకృష్ణ మన్నే కృష్ణల ఆర్థిక సహాయంతో అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృతినత అనేది ఎంతో పవిత్రమైందని, ఆర్థికంగా వెనుకబడిన వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ధాతలు ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

## టేకులతండా పాఠశాలలో విద్యార్థులకు షూ, సాక్సులు, హాయ్ చెప్పులు పంపిణీ



*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ, సాక్సులు,చెప్పులు శుక్రవారం పంపిణీ చేశారు.ఐటీడీఏ పీవో, డీడీ, ఏపీడీవో, ఏసీఎంవోల సారథ్యంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి షూ, సాక్సులు, స్లిపర్స్ హాయ్ చెప్పులను పంపించడంతో విద్యార్థులకు ఉచితంగా ఏఏపీసీ చైర్మన్ సభావత్ బుజ్జి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మాలోత్ రాజా, ఉపాధ్యాయులు సపవాట్ కిషన్‌లు పంపిణీ చేశారు.

## రుణమాఫీ కొరకు 430మంది రైతులు కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసుకోవాలి...

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



మండలంలో ఇంకా 430మంది రైతులు రుణమాఫీ కొరకు యాప్‌లో కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసుకోవాల్సి ఉన్నదని వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి శుక్రవారం తెలిపారు.సంబంధిత రైతులు ఒరిజనల్ ఆధార్ కార్డులు తోపాటు ఆధార్ జిరాక్స్‌లతో కామేపల్లి రైతు వేదికకు వచ్చి ధృవీకరణ పత్రం పూర్తి చేసి కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసుకోవాలని ఏవో కోరారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోటార్ సైకిల్ ఫల్టీ : ఒకరికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

మోటార్ సైకిల్ అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన s పండితాపురం సంత సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామానికి చెందిన కూరాకుల కోటేశ్వరరావు ప్రధాన రహదారిపై మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి అదుపుతప్పి ఫల్టీ కొట్టింది.దీంతో అతనికి తలకు బలమైన గాయాలైయ్యాయి.స్దానికుల ద్వారా సమాచారం అందుకున్న బ్లూ కోర్టు కానిస్టేబుల్‌లు గుగులోత్ రమేష్, ధరావత్ అంజయ్య, హెడ్ కానిస్టేబుల్‌లు జడ్.ఆదినారాయణ, కే.వెంకటేశ్వర్లు హుటాహుటిన సంఘటన స్దలానికి చేరుకొని అతనిని 108లో చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## టీయుసీఐలో ఐఎఫ్టీయు విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ



*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

టీయుసీఐలో ఐఎఫ్టీయు విలీన సభను జయప్రదం చేయాలని ముద్రించిన గోడ పోస్టర్లను కామేపల్లి మండలం కొత్తలింగాలలో శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ నెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటలకు జరుగు టీయుసీఐలోకి, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ విప్లవ కార్మిక సంఘం ఐఎఫ్టీయు విలీన సభను జయప్రదం చేయాలని 14రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టీయుసీఐలో ఐఎఫ్టీయుని విలీనం చేసి కార్మికుల హక్కుల కోసం, దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలో ఈదాడిని, ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను కడు బానిసలు చేసే ఈ లేబర్ కోడ్‌ను అమలు చేయకుండా దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టీయుసీఐలోకి ఐఎఫ్‌టీయు విలీనం అని అన్నారు.ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు ఖమ్మం డివిజన్ ఉపాధ్యక్షులు జి.సక్రు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీ రాకేష్, ఏఐపీకెఎంఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు గుగులోత్ తేజనాయక్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ కార్మికులు సంపత్, సురేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5న ఛలో ఖమ్మం

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు ధర్మానాయక్ మొదటి వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో నవంబర్ 5న రాష్ట్ర సమ్మేళనం నిర్వహిస్తున్నందున గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు.శుక్రవారం చలో హైదారాబాద్ కార్యక్రమంకు సంబంధించిన ప్రచార పోస్టర్లను కామేపల్లిలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బాధావత్ శ్రీనివాస్,కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర రాములు, లావుడ్యా బావ్‌సింగ్, వీరన్న, రాజు, ఉపేందర్, వెంకన్న, సత్యనారాయణ, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.



## అధికార కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ టికెట్ కోసం పోటాపోటీ

### స్దానిక సంస్థల ఎన్నికల బరిలో మాజీ రైతుబంధు కన్వీనర్

*కారేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



స్దానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ 2,3నెలలో ప్రారంభం అవుతాయని సమాచారం వెలువడడంతో సింగరేణి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీలో జడ్పిటీసీ టికెట్ కోసం ఆశావాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మంచి మెజార్టీ లభించడంతో జడ్పీటీసీ ఎంపీపీ ఎన్నికల పై ప్రముఖ నేతలు తమ దృష్టి సారించారు. ఒకవైపు ఎమ్మెల్యే ప్రధాన అనుచరులుగా అని చెప్పుకుంటున్న వ్యక్తులు జడ్పీటీసీ బరిలో నిలిచేందుకు తమ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. మండలంలో అన్ని గ్రామ పంచాయితీల్లో మంచి పేరు తెచ్చుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడు సింగరేణి మండల మాజీ రైతుబందు కన్వీనర్ గుగులోతు శ్రీను నాయక్, జడ్పీటీసీ బరిలో పోటీ చేసేందుకు ప్రణాళిక బద్దంగా వ్యవహరిస్తూ గ్రామాల్లో చాప కింద నీరుల తమ అనుచరులతో ప్రచారం ప్రారంభించారు. గతంలో టీఆర్ఎస్ పార్టీలో పనిచేసి స్వచ్చందంగా రాజీనామా పొంగులేటి బాటలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ టికెట్ కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే మరోవైపు ఇండిపెండెంట్‌గానైనా పోటీలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నాడు. దీని కనుగుణంగానే గ్రామ పంచాయితీలలో తన క్యాడర్ ద్వారా ప్రచారం చేపట్టారు. స్దానిక సంస్థల ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండటంతో అధికార కాంగ్రెస్ పార్టీలో పోటీదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

# 'ముప్పు'గా మారుతున్న 'కోనోకార్పస్ మొక్కలు

### -శ్వాసకోశ సమస్యలకు కారణమౌతున్న మొక్కలు-మొక్కల తొలగింపుకు ఆధేశాలు లేవు-ఎంపిడివో





***నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:***
ప్రాణవాయువు ఇస్తుందనుకొని నాటిన కోనోకార్పస్ మొక్కలు ప్రాణాంతకరంగా మారాయి. ఈ మొక్కలను చూస్తేనే జనాలు హడలిపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన హరితహరం కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండలం లోని వివిద గ్రామాలలో ఈ కోనోకార్పస్ మొక్కలను అధికంగా నాటారు. అప్పట్లో ఈ మొక్కల పైన అవగాహన లేకపోవడంతో అధికారుల ప్రోత్సా హంతో విస్తారంగా నాటారు. నేలకొండపల్లి-కూసుమంచి రహదారి లోని నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం సమీపం లోని రహదారి మధ్యలో గల డివైడర్ పైన ఈ మొక్కలు ఏపుగా పెరిగి కన్పిస్తోన్నాయి. నేలకొండపల్లి-ఖమ్మం రహదారిలో గల కొందరి ఇళ్ళ ముందు ఈ మొక్కలు పెరిగి అందంగా కన్పిస్తున్నాయి. అలాగే, నేలకొండపల్లి -బోదులబండ రహదారిలో ఒక గ్రానైట్ కా వ్రీకి చుట్టూతా ఈ మొక్కలు పెద్ద వృక్షాలుగా పెరిగి ఉన్నాయి. రాజారామ్‌పేట గ్రామంకు వెళ్ళే రహదారిలో కూడా ఈ మొక్కలు ఎక్కువగా కన్పిస్తాయి. అంతేకాక, వివిద గ్రామాలలోని రహదారుల వెంట ఈ మొక్కలు ఇబ్బడిముబ్బడిగా పెంచారు. ప్రకృతి వనాలలో సైతం ఈ మొక్కలు పెద్ద సంఖ్యలో పెంచారు. ఈ కోనోకార్పస్ మొక్కలు మూడేళ్ళల్లో విపరీతంగా పెరిగే లక్షణం కల్గి ఉంటాయి. ఏడాదిలో రెండు సార్లు పరాగ సంపర్కం చేసుకుంటూ గాలిలోకి పుప్పొడి రేణువులను వెదజల్లుతాయని, పుప్పొడి రేణువులు కల్సి న గాలిని పీల్చిన ప్రజలు శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యం పాలవుతారని వైద్యులు, వృక్షశాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళ్ళల్లో వాకింగ్, రన్నింగ్‌కు వెళ్ళే వారు ఈ మొక్కల పట్ల తీవ్ర ఆంధోళనలు చెందుతున్నారు. ప్రాణాంతకమైన ఈ మొక్కలను ఎలా నాటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య దృష్టికి శుక్రవారం స్ధానిక 'ప్రభాతవార్త' తీసుకు వెళ్ళగా ఈ కోనోకార్పరస్ మొక్కలను తొలగించాలని జిల్లా ఉన్నతాధికారుల నుంచి తమకు ఎటువంటి ఆధేశాలు అందలేదని ఆయన చెప్పారు. గ్రామాలలో పెరిగిన ఈ కోనోకార్పరస్ మొక్కలకు పుప్పొడి రేణువులు ఏర్పడే సమయంలో వాటిని తొలగించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

***కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:***



కొత్తగూడెం మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాళ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. రామవరం 2 ఇంక్లైన్, రామవరం, నేతాజీ, కూలీలైన్, పాత కొత్తగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఇటీవలే నూతనంగా చేరిన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణలోని ముఖ్యాంశాలను చేయాల్సి న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల సంరక్షణ సమగ్ర అబివృద్ధికై కృషి చేయాలని కోరారు.

## కార్మిక వర్గంపై యజమానుల అణచివేత దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం




***కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:***
దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాలు, యజమానుల అణచివేత దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదామని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20వ తేదీన జరిగే విలీన సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక మాస్‌లైన్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల యజమానుల అణచివేత ఎక్కువవుతోందని, మోడీ ప్రభుత్వం మత ఉన్మాద, దృక్పదంతో పాసిస్టు విధానాలతో ముందుకొస్తుందని అన్నారు. 14 రాష్ట్రాల్లో పనిచేస్తున్న టీయూసీఐలో ఇఫ్టూ విలీనం ద్వారా కార్మికులకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్‌రెడ్డి, పెద్దబోయిన సతీష్, ఏదులాపురం గోపాలరావు, గోనెల రమేష్, చంద్రశేఖర్, పాయ వెంకన్న, రాజశేఖర్, శంకర్, నాగమ్మ, నాగలక్ష్మి, సిద్దు, మరియా, కరుణ, సంతోష్, బగవాన్‌లు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

***- సిబ్బంది తప్పనిసరిగా యూనీఫాం ధరించాలి***
***- యూనిఫాంలో లేని సిబ్బందికి మెమోలు జారీ చేయాలి***
***- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్***



***కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:***
విధుల పట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ సూచించారు. జిల్లా కేంద్రం సమీపంలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని పరిసరాలతో పాటు ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్లను పరిశీలించి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనీఫాంలో లేని సిబ్బందికి మోమెలు జారీ చేయాలని వైద్యాధికారికి ఆదేశించారు. ఎవరైనా సరే విధుల పట్ల అలసత్వం వహిస్తే ఊరుకోమన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఆయన వెంట డాక్టర్లు రమేష్, పూజ,, సిబ్బంది ఉన్నారు.

## జీవోనంబర్ 29ను ప్రభుత్వం రద్దు చేయాలి

***కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:***



జీవోనంబర్ 29ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని, రూలాఫ్ రిజర్వేషన్‌ను అమలు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయం ఎదురుగా జీవోనంబర్ 29 రద్దు చేఉయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. జీవోనంబర్ 29 వల్ల గ్రూప్ వన్ అభ్యర్థులకు, విద్యార్థులకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాల వారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో రూలాఫ్ రిజర్వేషన్ ద్వారానే ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, లావుడ్యా వెంకటేష్ నాయక్,చ బానోత్ నాగరాజు, బానోత్ లక్ష్మణ్ నాయక్, పవన్, రమేష్, పవన్ నాయక్, దేవేందర్ నాయక్, సురేష్ నాయక్‌లు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వరిరైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏవో



***కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :***
వరిలో ఆశిస్తున్న ఎండాకు తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో రామడుగు వాణి అన్నారు. శుక్రవవారం మండల పరిధిలోని ఈశ్వరమాధారం, నాయకన్‌గూడెం గ్రామాలలో వరిపొలాలను రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో వస్తున్న బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు మందులు ఏమీ లేవని అన్నారు. వరి పైరులో నత్రజని వాడకం నిలిపి వేయాలని అన్నారు. ఈ తెగులు ముందస్తుగా గమనించినట్లయితే కొంత నివారించడానికి అవకాశం ఉందన్నారు. అందుకు ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రాములు లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకన్‌గూడెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి



***నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:***
కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఆర్ధికంగా ఎదగాలని ప్రముఖ మహిళా నాయకురాలు మలసాని శకుంతల వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా కుట్టు శిక్షణ సమావేశంలో మలసాని శకుంతల మాట్లాడుతూ నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ కుట్టు శిక్షణ వలన మహిళలకు ఆర్ధికంగా సహాయపడగలదని ఆమె చెప్పారు. ఈ ఉచిత కుట్టు శిక్షణ పొందడం ద్వారా భవిష్యత్‌లో మంచి వృత్తి పనివారుగా ఎదగవచ్చునని ఆమె అన్నారు. ఈ కుట్టు శిక్షణతో పాటు మహిళలు సాధికారత సాధించేందుకు ఉపయోగపడే జూట్ బ్యాగుల తయారీ విధానం, సబ్బులు, సర్ఫ్ తదితర చేతివృత్తులను నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కొంగర పద్మావతి, ఐద్వా మండల అధ్యక్ష,కార్యదర్శులు బలుసు ప్రమీల, మందుల స్రవంతి, నాయకులు ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ ఏటుకూరి రామారావు, సభ్యులు పాలడుగు ప్రసాదు, కుట్టు శిక్షణ ఇన్స్‌ట్రక్టర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయాలని ప్రచారం

***పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:***
ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో జరిగే టీయూసీఐలో ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయాలని టీయూసీఐ కేంద్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను పాల్వంచ పట్టణంలోని బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, నటరాజ్ సెంటర్, అల్లూరి సెంటర్, కేటీపీఎస్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్, రాజీవ్ గాంధీ మార్కెట్ సెంటర్, మున్సిపల్, తహసీల్దార్, విద్యుత్ కార్యాలయం సెంటర్లలో పోస్టర్లను అంటించి కరపత్రాలను పంచి ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇఫ్టూ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేల్పుల రమేష్, నిమ్మల రాంబాబు పాల్గొన్నారు.

# కోక్యాతండాలో పడకేసిన పారిశుధ్యం..!!

**కానరాని పారిశుధ్య కార్యక్రమాలు**

**కనీసం బ్లీచింగ్ చల్లించని వైనం..**

**దోమలు, ఈగల వ్యాప్తితో**

**అవస్థలు పడుతున్న గ్రామస్తులు**

**కొరవడిన మండల, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ**

**మంత్రి పొంగులేటికి ఫిర్యాదు చేస్తామంటున్న ప్రజలు**

*కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల పరిధి గ్రామాలలో పారిశుధ్యం పడకేస్తుందనడానికి, మండల, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ కొరవడిందనడానికి సజీవ సాక్ష్యం కోక్యాతండ గ్రామం. పంచాయతీలో రోడ్లన్నీ బురమయంగా మారి, దుర్గంధం వెదజల్లుతున్నా కనీసం బ్లీచింగ్ చల్లించడంలేదనేది వీధులలో నిలిచిన మురుగునీరుని చూస్తుంటే తెలుస్తుంది. పారిశుధ్యం ఇంత దారుణంగా ఉంటే పంచాయతీ కార్యదర్శి నిమ్మకునీరెత్తినట్లు ఉండడంపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలే వర్షాకాలం ప్రతిరోజు ఏదోఒక సమయంలో వర్షం పడుతుండడంతో గ్రామంలో ప్రధాన రోడ్లపై నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేని గ్రామస్తులు వాపోతున్నారు.

ఫోన్ చేసినా ఎత్తని కార్యదర్శి..

పంచాయతీ కార్యదర్శికి సమస్య విన్నవిద్దామని ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్తడంలేదని, ఫోన్ ఎత్తినా సమస్య పూర్తికాకముందే ఫోన్ కట్ చేసి స్విచాఫ్ చేస్తారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే తండావాసులకు ఒక విడత జ్వరాలు వచ్చి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని, మరలా మురుగు వల్ల దోమలు వ్యాప్తి చెంది మరలా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీలలో మురుగు పేరుకుని నీరు నిల్వ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి క్యాంపునకు కూతవేటు దూరంలో..

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న కోక్యాతండాలోనే పరిస్థితి ఇలా ఉంటే, మారుమూల పల్లెల పరిస్థితి ఇట్టే అర్థం చేసుకోవచ్చు. గ్రామంలో మంచినీటి ట్యాంకులు కూడా సరిగా శుభ్రం చేయక నీరు మలినాలతో సరఫరా అవుతుందని, తండావాసులు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే మంత్రి పొంగులేటికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం..

అధికారుల పర్యవేక్షణ లేకనే..

ఇంత జరుగున్నా గ్రామంలో పంచాయతీ కార్యదర్శిపై మండల, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకనే ఇష్టారాజ్యంగా పారిశుధ్యం గాలికొదిలినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పంచాయతీలకు నూతన కార్యదర్శులు వచ్చి నెలరోజులు కావస్తున్నా ఇంకా పాలన గాడిలో పడకపోవడంపై ఉన్నతాధికారుల తీరుకు దర్పణం పడుతుంది. ఇప్పటికైనా మండల పరిషత్ అధికారులైన ఎంపీడీవో, ఎంపీవో, ప్రత్యేక అధికారి పాలనపై శ్రద్ధపెట్టి కార్యదర్శులపై పాలనా పరమైన ఒత్తిడి తెచ్చి పారిశుధ్యం మెరుగుపరిచి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.








# రుద్రాక్షిపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**సింగరేణిచే రూ.75 లక్షల విలువైన మోటర్లు పంపిణీ**

**ఇందిరమ్మ పాలనలోని గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే**

*సత్తుపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ప్రజలను ఆదుకోవాలనే భావనతో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ల కృషి ఫలితంగా సాగునీటికి ఇబ్బంది పడుతున్న రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రూ. 75 లక్షల విలువైన సోలార్ పంప్ సెట్లను శుక్రవారం 30 మంది రైతులకు ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మండల పరిధిలోని రుద్రాక్షిపల్లి గ్రామ పంచాయతీలోని సత్యంపేట, కొమ్ముగూడెం, బాసర గిరిజన గ్రామాల్లోని గిరిజనులు వ్యవసాయం కోసం బోర్లు వేసుకొని సాగునీరు కోసం ఇబ్బంది పడుతున్నటువంటి గిరిజనులకు సింగరేణి సంస్థ ద్వారా ఎమ్మెల్యే దంపతులు పట్టుదలతో గిరిజనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా సత్తుపల్లి నియోజకవర్గంలోనే ఒకొక్క రైతుకు రెండున్నర లక్షల విలువైన సోలార్ పంప్ సెట్లను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకి దక్కింది. ఈ మోటార్లు పంపిణీ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లకు ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు గ్రామంలో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

ఎమ్మెల్యే డా. రాఘమయి మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా జీ విస్తున్నటువంటి ఈ గ్రామాలకు చెందిన గిరిజనులు బోర్లు వేసుకొని మోటార్లులేక ఇబ్బంది పడుతున్నటువంటి వీరికి సింగరేణి సంస్థ ద్వారా సోలార్ పంప్ సెట్లను ఇప్పించి వ్యవసాయానికి తోడ్పాటును కల్పించాలని తాను ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు తన సొంత కుటుంబీకుల్లా ఈ గ్రామాల వారు ఆదరించారని ఆనాడు హామీ ఇచ్చానని, హామీల ప్రకారంగా ఈ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు వారికి హామీ ఇచ్చారు. ఈ పంచాయతీల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయిస్తామనని, పొలాల్లోకి, రుద్రాక్షిపల్లి గ్రామం వెళ్లడానికి మరియు మార్గ మధ్యలో ఒక బ్రిడ్జిని కూడా గ్రామస్తులకోరిక మేరకు ఏర్పాటు చేయిస్తానని ఆమె అన్నారు. అదే విధంగా రుద్రాక్షిపల్లి గ్రామంలో ఆర్‌వో ప్లాంట్ కూడా గ్రామంలోని ప్రజలందరికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ పాలనలో గ్రామాలు అబివృద్ధి చెందాలనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని, ఎన్ని అప్పులు ఉన్నప్పటికీ కూడా రైతు సంక్షేమమే ధ్యేయంగా చేసిన వాగ్దానం నెరవేర్చడానికి

రూ. 2 లక్షల రుణ మాఫీ పేరుతో ఇప్పటికే రూ 18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిందని , మిగతా 2 లక్షల పైగా ఉన్న అప్పులున్న వారికి కూడా రెండునెలల్లో రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు . రానున్న పంచాయతీ ఎ న్నికల్లో మన పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, పని చేసే ప్రభుత్వాన్ని మీరు ఆశీర్వదించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రజలను కోరారు. ఒక్క రోజులోనే నియోజకవర్గంలో ఒకే పంచాయతీలో రూపాయి ఖర్చు లేకుండా 30 మందికి సోలార్ పంప్‌సెట్లను ఉచితంగా అందించడానికి ముందుకు వచ్చిన సింగరేణి సంస్థ యాజమాన్యానికి ఎమ్మెల్యే దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, ఎంపిడివో సీహెచ్. నాగేశ్వరరావు,రుద్రాక్షిపల్లి స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, సెక్రటరీ సురేష్‌రెడ్డి, సీడిపివో కనకదుర్గ, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, గ్రామ నాయకులు భరత్ కుమార్, మాజీ ఎంపిటిసి నాగజ్యోతి, భూపతిరెడ్డి, దామోదర్‌రావు

వసంతరావు, ధరవాత్, రామారావు, ధరవాత్ కృష్ణ, సోయం సత్యం, ఆలవాత్ అర్జున్, శీల్ల గోపి, హరికృష్ణ, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.



# వచ్చేనెల 15,16 తేదీల్లో తెలంగాణ కార్నివాల్

**- లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని**

*కొత్తగూడెం, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:*

తెలంగాణలోని పుణ్యక్షేత్రాలు - పర్యాటన కేంద్రాలు, లలిత కళలు - హస్త కళలు, పండుగలు - వంటకాలు, సమాచారం - సంప్రదాయాలు అన్ని ఒకే ప్రాంగణంలో కనిపించేలా తెలంగాణ కార్నివాల్ కార్యక్రమాన్ని మన కొత్తగూడెంలో నిర్వహించడం గర్వకారణమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సెలబ్రిటీ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించబోయే తెలంగాణ కార్నివాల్ కొత్తగూడెం - 24 లోగోను తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ లౌకిక వాదాన్ని ప్రకటిస్తూ ఇక్కడి ప్రధాన మతాల వేడుకలను ఒకే ప్రాంగణంలో జరుపుకోవడం ప్రపంచంలోనే తొలిసారి అని ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాలుపంచుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి రిటైర్డ్ జీఎం అందెల ఆనందరావు కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు మద్దెల శివకుమార్, అల్లి శంకర్, తాండూరు ధన్‌రాజ్, బండి శుభాకర్, ఆళ్ల రాఘవ, గ్రంధి శశికళ, కొచ్చర్ల కమలారాణిలు పాల్గొన్నారు.

